---

రింగ రింగ రింగ రింగ రింగ రింగ రింగ రింగరే ||4||

ఆపాషు పాషు పరదేశి నేను ఫారిన్ నుంచి వచ్చేశాను || రింగ రింగ||

రోషం ఉన్న కుర్రాళ్ళ కోసం వాషింగ్టన్ను వదిలేశాను || రింగ రింగ||

ఎయిర్ బస్సు ఎక్కి ఎక్కి రోత పుట్టి, ఎర్ర బస్సు మీద నాకు మోజే పుట్టి,

ఎర్రకోట చేరినాను, చేరినాక.. ఎదురుచూసినా.. / ఎవరి కోసం ?

బోడి మూతి ముద్దులంటే బోరే కొట్టి, కోరమీసం కుర్రగాళ్ళ ఆరా పట్టి,

బెంగుళూరు కెళ్ళినాను, మంగళూరు కెళ్ళినాను, బీహారు కెళ్ళినాను, జైపూరు కెళ్ళినాను,

రాయలోరి సీమకొచ్చి సెట్టయ్యాను.. / ఓహో మరిక్కడి కుర్రోళ్ళేం చేశారు ?

కడపబాంబు కన్నుల్తో ఏసి కన్నె కొంప పేల్చేశారు || రింగ రింగ||

వేట కత్తి ఒంట్లోనే దూసి సిగ్గుగుత్తి తెంచేశారు || రింగ రింగ||

ఇదిగో తెల్లపిల్లా, అదంతా సరేగాని, అసలు ఈ రింగ రింగ గోలేంటి ?

అసలుకేమో నా సొంత పేరు యాండ్రియానాస్పానోరింగ || రింగ రింగ||

పలకలేక ఈల్లెట్టినారు, ముద్దుపేరు రింగ రింగా || రింగ రింగ||

జీన్స్ తీసి కట్టినారు ఓణీ లంగ, బాబ్డ్ హేరు పెట్టినారు సవరం బాగా..

రాయిలాగ ఉన్న నన్ను రంగసాన్ని చేసినారుగా...

ఇంగ్లీషు మార్చినారు ఎటకారంగా, ఇంటి యెనకకొచ్చినారు యమకారంగా,

ఒంటిలోని వాటరంతా, చెమటలాగ పిండినారు, ఒంపులోని అత్తరంత, ఆవిరల్లే పీల్చినారు,

ఒంపి ఒంపి సొంపులన్నీ తాగేశారు.. / అయిబాబోయ్ తాగేశారా ఇంకేం చేశారు ?

పుట్టుమచ్చలు లెక్కెట్టేశారు.. లేని మచ్చలు పుట్టించారు.. || రింగ రింగ||

ఉన్న కొలతలు మార్చేసినారు.. రాని మడతలు రప్పించారు.. || రింగ రింగ||

ఇదిగో ఫారిన్ అమ్మాయి ఎలా ఉండేటి మన కుర్రాళ్ళ పవరు ?

పంచకట్టు కుర్రాళ్ళలోని, పంచ్ నాకు తెలిసొచ్చింది || రింగ రింగ||

ముంతకల్లు లాగించేటోళ్ళ, స్ట్రెంతు నాకు తెగ నచ్చింది || రింగ రింగ||

నీటి బెడ్డు సరసమంటే డర్రు డర్రు, ములక మంచమంటే ఇంక కిర్రు కిర్రు,

www.telugulyrics.org

సుర్రుమన్న సీనులన్నీ ఫోన్లో ఫ్రెండ్సుతోటి చెప్పినా.. / చెప్పేశావేంటి !

ఫైవ్ స్టారు హోటలంటే కచ్చ పిచ్చ.. పంపుసెట్టు మ్యాటరైతే రచ్చో రచ్చ..

అన్న మాట చెప్పగానే, ఐర్లాండ్ గ్రీన్ ల్యాండ్, న్యూజిల్యాండు నెదర్ లాండు, థాయి లాండు

ఫిన్ లాండు, అన్ని ల్యాండ్ల పాపలీడ ల్యాండయ్యారు.. / లాండయ్యారా మరి మేమేం చెయ్యాలి ?

హ్యాండు మీద హ్యాండేసేయండి, ల్యాండు కబ్జా చేసేయండి... || రింగ రింగ||

హ్యాండు మీద హ్యాండేసేస్తామే, ల్యాండు కబ్జా చేసేస్తామే... || రింగ రింగ||

www.telugulyrics.org